ప్రజాశక్తి
బుధవారం 21 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

లీజు చట్టబద్ధమే..

- జీవో ఆధారంగానే వైసిపి కార్యాలయానికి స్థలం కేటాయించాం..
- ఆ భూమి రెవెన్యూ స్వాధీనంలో ఉంది..
- కలెక్టర్ విజయకృష్ణన్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెవెన్యూ స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని చట్టబద్ధంగా క్రమపద్ధతిలోనే వైసిపి కార్యాలయానికి 33 సంవత్సరాల పాటు లీజు పద్ధతిలో కేటాయించామని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ భూమిని వైసిపి కార్యాలయానికి కేటాయించడంలో ఎలాంటి అక్రమాలూ జరగలేదన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని, అద్దె ఒప్పందంలో ఎలాంటి పొరపాట్లూ జరగలేదని స్పష్టం చేశారు. 2016 జిఒ ఆధారంగా ఏడాదికి రూ.1000 చొప్పున అద్దె చెల్లించేలా క్యాబినెట్లో ఆమోదం లభించిన అనంతరం అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. 1990 సంవత్సరంలో 100 ఎకరాల అటవీ భూమిని ఏ.పి.ఐ.ఐ.సి.కి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అందులో 10 ఎకరాలను ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.కి కేటాయించగా.. ఆరు ఎకరాలలో ఆర్టిసి డిపోను ఆ సంస్థ నిర్మించిందన్నారు. మిగిలిన నాలుగు ఎకరాలు ఖాళీగా ఉండటంతో తిరిగి ఇవ్వాలంటూ 2003 సంవత్సరంలోనే ఆర్టిసి సంస్థకు ఏ.పి.ఐ.ఐ.సి మూడు పర్యాయాలు షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ ఆ సంస్థ స్పందించకపోవడంతో భూమిని వెనక్కు తీసుకుంటామని మరోసారి నోటీసులు జారీ చేసిన విషయాలను కలెక్టర్ గుర్తుచేశారు. తదనంతరం ఆ భూమి సర్వ హక్కులు యజమానిగా ఉన్న ▶ 2లో


నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం జగన్

'మద్దిశెట్టి' రిసెప్షన్‌లో సిఎం జగన్

దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

5లో

మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఉపాధ్యాయుల బదిలీల జీవోను వ్యతిరేకిస్తున్నాం..

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

4లో

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు యడ్లపల్లికి రానున్న ముఖ్యమంత్రి
- ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీని ప్రారంభించనున్న జగన్

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నాగార్జున, ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలోని చుండూరు మండలం, యడ్లపల్లికి బుధవారం రానున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అధికారులు సిఎం పర్యటనకు యడ్లపల్లిలో అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ విజయకృష్ణన్ మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆలపాటి వెంకట రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా 8వ తరగతి విద్యార్థులకు ముఖ్యమంత్రి ట్యాబ్‌లను పంపిణీ చేస్తారన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని సబ్జెక్టులను సులువుగా అర్థం చేసుకోవడానికి వీలుగా ఆడియో, వీడియో కంటెంట్ "బై జూస్ యాప్" ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పాఠశాలల అభివద్ధితో మెరుగైన విద్యా బోధన విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దడానికి ట్యాబ్‌లు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సబ్జెక్టులపై అవగాహన, నైపుణ్యాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బై జూస్ యాప్‌ను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 21న చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామంలో పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ ▶ 2లో

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెలవులు అమలుచేయాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశం

8లో

ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రభుత్వ ఆస్తులే..

రాజ్యసభ సభ్యులు మోపిదేవి

8లో

అద్దె చెల్లించనందుకు

రైతు భరోసా కేంద్రానికి తాళం

6లో

పంటలు పరిశీలన

ప్రజాశక్తి- మద్దిపాడు

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను ఈ నెల 22లోపు రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని ఎఒ కె. రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని దొడ్డవరం, మల్లవరం గ్రామాలలో దెబ్బతిన్న పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా మండలంలో శనగ పంట 9వేల ఎకరాలు, పొగాకు 5,500 ఎకరాలు, మినుము 207 ఎకరాలు, మొక్కజొన్న 125 ఎకరాల్లో దెబ్బతిన్నటఉల తెలిపారు. పంటలు దెబ్బతిన్న రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జెరాక్స్ కాపీలతో ఆర్‌బికెలోని విఎఎల దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసుకో వలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు : సుభాషిణి

మొక్కజొన్నపంటను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మండల పరిధిలోని బొద్దులూరు వారిపాలెంలో మంగళ వారం పొలంబడి నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గుతుందని తెలిపారు. అధిక దిగుబడులు సాధిం వచ్చునని తెలిపారు. మొక్కజొన్న పంటలో నవధాన్యాలు చల్లిన పొలానికి చల్లని పొలానికి మధ్య ఉన్న తేడా గురించి వివరించారు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పంటలకు తెగుళ్ల సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పద్మావతి, ఇంద్ర, అరుణ, విల్సన్, మాధురి, చిరంజీవి పాల్గొన్నారు.

రాత పుస్తకాలు పంపిణీ

రాత పుస్తకాలు అందజేస్తున్న మండవ అప్పారావు

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడులోని శ్రీకడియాల యానాదయ్య జూనియర్ కళాశాలలో చదువు తున్న ఇంటర్ విద్యార్థులకు మండలపరిధిలోని బసవన్న పాలెం గ్రామానికి చెందిన మండవ వెంకట్రా యుడు జ్ఞాపకర్థం ఆయన కుమారుడు, ఎఎంసి మాజీ మండవ రంగరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షడు జయంత్ బాబు, బీసీ సెల్ నాయకుడు ఎస్. అనిల్ కుమార్, రావి నరసింహారావు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర రెడ్డి, పి. కోటిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

సంతనూతలపాడు రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఒ ప్లాంట్‌ను ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు, వైఎస్. రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు ఆళ్ల రామిరెడ్డి, నాటా కార్యదర్శి జి. నారాయణరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాటా సభ్యులను ఎమ్మెల్యే సుధాకర్ బాబు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ బాబు, వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డిని నాటా సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి. విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, ఎంపిడిఒ ప్రసాద్, తహశీల్దారు శ్రీనివాసరావు, నాటా సభ్యులు రాజీవ్ రెడ్డి, పార్థసారధిరెడ్డి, రామకష్ణ, ప్రేమ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సొసైటీ చైర్‌పర్సన్ దుంపా యలమందరెడ్డి, వైసిపి నాయకుడు దుంపా ఇంద్రసేనారెడ్డి, సర్పంచి దర్శి నాగమణి, , సొసైటీ ఎమ్‌డి సుబ్బారావు, సిండికేట్ బ్యాంక్ మేనేజర్ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

లీజు చట్టబద్ధమే..

(మొదటిపేజీ తరువాయి)

ఏ.పి.ఐ.ఐ.సి.కి చెందాయన్నారు.

రాష్ట్రప్రభుత్వం 2020 సంవత్సరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిరుపయోగంగా ఉన్న ఖాళీ భూములన్నింటితో ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటుతో ఆ భూమిపై ఏ.పి.ఐ.ఐ.సి. యాజమాన్య హక్కులు, అధికారాలను రిజమ్షన్ చేస్తూ అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఆ ఉత్తర్వుల ద్వారా ఏ.పి.ఐ.ఐ.సి.కి, ఆర్.టి.సి.కి ఆ భూమితో ఎలాంటి సంబంధం లేదని, యాజమాన్య హక్కులన్నీ రెవెన్యూ శాఖకు చెందుతాయన్నారు. ల్యాండ్ బ్యాంక్‌లో ఖాళీ భూమిని గుర్తించి 2016 జిఒ ఆధారంగా వైసిపి శాసన సభ్యులు ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారని కలెక్టర్ చెప్పారు. 50 శాతానికి మించిన మెజార్టీ ఉన్న రాజకీయ పార్టీకి భూమి కేటాయించే అధికారాలు ఉన్న చట్టాలను పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం క్యాబినెట్ లో అధికారికంగా ఆమోదించిందన్నారు. ఆ మేరకు క్రమపద్ధతిలోనే 33 సంవత్సరాలు అద్దె ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని చట్టబద్ధంగానే కేటాయించడం జరుగుతుందన్నారు. నిరాధారమైన ఆరోపణలతో మీడియా అవాస్తవాలు ప్రచురించడం, ప్రసారాలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. సమగ్రంగా వివరాలు తెలుసుకొని స్పష్టమైన సమాచారంతోనే ప్రజా ప్రయోజనకరమైన వార్తా కథనాలు ఇవ్వాలని మీడియా ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు, ఆర్.టి.సి. ఆర్ఎం, ఏ.పి.ఐ.ఐ.సి. జడ్ఎం పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.మహేష్, రేపల్లె, బాపట్ల, చీరాల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్లు టి మురళీకష్ణ, ఏ.శ్రీనివాసరావు, పి.శ్రీకాంత్, ఏఆర్ డి.ఎస్.పి ఎం.డి.హెచ్. ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్‌నాయక్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నాం

In the court of the senior civil judge Bapatla.
I.P. 17/2022.

Between:
Gunivini SrinivasaReddy. ...Petitioner.
V/S
Mediboina EsakReddy ...Respondent.

ఈ నంబరులో పిటిషనరు అయిన గునివిని శ్రీనివాసరెడ్డి గారు Respondent దగ్గర అప్పు తీసుకొని తీర్చలేకపోయినారు. అందుచేత Petitioner Debitor I.P. దాఖలు చేస్తున్నారు. సదురు వాయిదా 3-1-2023 కు అయిఉన్నది. ఇంకా ఎవరైనా petitioner కు అప్పు ఇచ్చిన ఎడల ఆరోజు పై court వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల petitioner కోరిన విధంగా తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: 3-1-2023.

పిటిషనర్ తరపు న్యాయవాది.
VOOTLA RAMARAO,
Advocate, Bapatla.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE::GUNTUR
I.A.No.21/2021 in O.S.No.10/2021

Between:
M/s. Jaya Agencies, Rep by its partner
Tavidisetty Tandava Krishna
...Petitioner/Plaintiff
AND
01.M/s. Sri Srinivasa Traders,
Rep by its Prop. Perla Venkata
Subramanyeswara Gupta (Died) per Lrs.
(Defendant/Proposed 1st Defendant)
02.Perla Aruna
03.Perla Pavan
04.Perla Rajesh
05.Maddala @ Perla Latha
06.Perla Lakshmi Kumari
...Respondents/Respondents

పై నంబరు గల దావాలో వాది అయిన నా క్లయింటు జయా ట్రేడర్స్ పట్నంబజార్, గుంటూరు Rep by its partner తవిడిశెట్టి తాండవ కృష్ణ అను వారు ప్రతివాది అయిన M/s.శ్రీనివాసా ట్రేడర్స్, చీరాల Rep by its Prop.పేర్ల సుబ్రహ్మణేశ్వర గుప్తా మీద తన వ్యాపార ఖాతా బాకీ వసూలు నిమిత్తము పై నంబరు గల దావాను వేసి యున్నారు. సదరు కేసులో సదరు ప్రతివాది యొక్క ఆస్తిని అమ్మకుండగా **I.A.No.21/2021 in O.S.No.10/2021** నందు మధ్యంతర వుత్తర్వులు పొందియున్నారు. సదరు వ్యాజ్యము నడుచుచున్న సమయములో సదరు ప్రతివాది అయిన పేర్ల సుబ్రహ్మణ్యేశ్వర గుప్తా ది.16-07-2021 ఇంటస్టేట్ గా మరణించినందున పై తెల్పిన పేర్లు గల వారి వారసులను ప్రతివాదులు 2 నుండి 6 గా స్థానిక శ్రీ 3 వ అదనపు జిల్లా జడ్జి వారు చేర్చినందున శ్రీ కోర్టు వారి నుండి దావా సమనులు మీకు పంపిననూ మీరు చీరాలలోనే వుండి కూడా కావలననే తీసుకొనక హైదరాబాదులో వున్నారని చీరాలలో గల మీ యొక్క అడ్రసుకు వచ్చిన చీరాల శ్రీ కోర్టువారి సిబ్బందికి అబద్ధము చెప్పించి వున్నారని తెలిసి అయినప్పటికి హైదరాబాదు లో మీరు నివశిస్తున్న చిరునామా వాదికి తెలియనందున సదరు విషయము పై శ్రీ కోర్టు వారికి విన్నవించిన దరమిలా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా ది.06-01-2023న ఉదయం గం.10-30ని॥లకు స్థానిక శ్రీ 3 వ అదనపు జిల్లా జడ్జి గుంటూరు వారి కోర్టు ఎదుట హాజరగుటకు మీకు ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తము ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క అభ్యంతరములు తెలియజేయుటకు ఆర్డరు వేసియున్నారు. కావున ప్రతివాదులైన మీరందరూ ది.06-01-2023 న ఉదయం గం.10-30 ని॥లకు స్థానిక శ్రీ 3 వ అదనపు జిల్లా జడ్జి గుంటూరు వారి సమక్షములో జరుగు వాయిదాకు మీరు ప్రత్యక్షముగా కానీ మీచే నియమించబడు వకీలుగారి ద్వారా కానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై తమరు పై కేసులో గ్రంథము నడిపించుకొనుటలో మీ యొక్క అభ్యంతరములు తెలయచేయుటకు ఆర్డరు వేసియున్నారు. అట్లు హాజరు కానీ యెడల సదరు పై తెల్పిన కేసు మీయొక్క పరోక్షములో తీర్మానము జరుగునని మీకు ఇందుములకముగా తెలియచేయడమైనది.

వాయిదా తేదీ:06-01-2023.
NOTICES IN
1)O.S.No.10/2021 on the file of III ADDL DISTRICT JUDGE:GUNTUR.
2)I.A.No.21/2021 in O.S.No.10/2021 on the file of III ADDL DISTRICT JUDGE:GUNTUR.

ఇట్లు
చుండూరు సత్యసాయిబాబు,
న్యాయవాది,
గుంటూరు, సెల్:9392356995

మహారాజశ్రీ శ్రీయుత చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Between:
బక్క సుభద్ర దేవి ... పిటిషనర్
Vs
పుల్లా నాగభూషణం ... రెస్పాండెంట్

పై నెంబరు గల దావాలో మా క్లయింట్ పిటిషనర్ గా ఉన్నారు అందలి పుల్లా నాగభూషణం గారు రెస్పాండెంట్ గా ఉన్నారు. పై దావాలో రెస్పాండెంట్ కొరకు పిటిషనర్ తరపు న్యాయవాది ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించి. ఉన్నాను, కోర్టు నోటీసులు ఉద్దేశ పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గాన, శ్రీయుత కోర్టు వారు మా తరపు న్యాయవాది పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపుటకు శ్రీ కోర్టు వారిని అడుగగా శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు అందజేయమని నాకు ఆర్డర్ వేసి ఉన్నారు. గాన ఈ పబ్లికేషన్ చూసిన వెంటనే శ్రీయుత కోర్టు వారిని ఎదుట ది.23-12-22న ఉదయం 10:30 కు స్వయంగా గాని మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని ఈ కేసుకు సంబంధించి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియపరచుకోవాల్సిందిగా కోరుచున్నాము. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజే యడమైనది.

(శ్రీ కోర్టు వారు ఉత్తరం మేరకు)

వల్లం రమేష్ బాబు,B.A.L.Lb,
అడ్వకేట్, మార్కెట్ దగ్గర,
వేటపాలెం పోస్ట్ & మండలం
బాపట్ల జిల్లా.
Cell: 8885836404, 6302607993

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No: 75/2022

ముప్పాళ్ల అప్పారావు ...... వాది
Vs
కాకాని ఆంజనేయరెడ్డి ......ప్రతివాది

To,
కాకాని ఆంజనేయరెడ్డి
తండ్రి: కోదండరామిరెడ్డి, 68 సం॥
హిందూ, వ్యవసాయం, 10వ వార్డు
మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను, వాది మీ పైన దావా షెడ్యూలు భూమిని రిజిష్టర్ చేయమని Specific performance దావా వేసినారు. ఈ దావా నందు ప్రతి వాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ అందుటలేని కారణంగా శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల వాయిదా తేదీన అనగా 27-12-2022 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవ లెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: **27-12-2022**

పి.సత్యనారాయణ
అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9441681922.**

బహిరంగ వేలం ప్రకటన
నిప్పట్లపాడు గ్రామ పంచాయతీ - చీమకుర్తి మండలం

ROC NO : 3/2022 తేది : **20-12-2022**

(ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం నిప్పట్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నెం208లో 108 ఎకరాల 49 సెంట్లలో గల చెరువులో(నీరు నిల్వ ఉండు విస్తీర్ణం 66ఎకరాలో) 2022-2023 నుండి 2024-2025వరకు అనగా మూడు సంవత్సరాలకు సదరు చెరువులో చేపపిల్లలు వేసి పెంచి పట్టుకునే హక్కుకు బహిరంగ వేలం జరుపుకొనుటకు తేది : 28-12-2022 ఉదయం11:30గంటలకు నిప్పట్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు శ్రీయుత పంచాయతీ విస్తరణ అధికారి, చీమకుర్తి వారి సమక్షంలో బహిరంగవేలం జరుపబడును. వేలం లో పాల్గొనదలచినవారు ముందుగా పంచాయతీ కార్యదర్శి వద్ద ధరావత్తు రూపాయలు చెల్లించి రసీదు పొందవలెను. సదరు రసీదు పాట ప్రారంభించేటపుడు చూపవలెను.పాట మొదలైన తరువాత ధరావత్తు తీసుకొనబడదు.

1. పాటదారుడు 200000 రూపాయలు డిపాజిట్ చెల్లించి రసీదు పొంది పాటలో పాల్గొనవలెను.
2. వేలం పాట మధ్యలో డిపాజిట్లు స్వీకరించబడవు.
3. హెచ్చు పాటదారుడు పాట ముగిసిన వెంటనే పాట మొత్తంలో1/2 వంతు ధనము (డిపాజిట్ మినహాయించి)వెంటనే చెల్లించి రసీదు పొందవలెను.ఇది తప్పనసరి. మిగిలినమొత్తము రెండు దఫాలలో 01-07-2023న మరియు 01-07-2024 నాటికి చెల్లించవలెను.
4. బహిరంగ వేలం లో పాల్గొనువారు ఒక లక్ష రూపాయల ప్రాపర్టీ సర్టిఫికెట్ సమర్పించవలెను.
5. బహిరంగ వేలం ద్వార మాత్రమే పాట నిర్వహించబడును.
6. పాట పొందిన పాటదారుడు ఎట్టి పరిస్థితులలోను నీటిని చేపలు పట్టుకొను నిమిత్తము నీటిని బయటకువదలరాదు.
7. ప్రకృతి వైపరీత్యాల వల్ల గాని మరియు ఏ ఇతర కారణముల వల్ల గాని పాటదారునికి జరుగు నష్టమునకుగ్రామ పంచాయతీ భాద్యత వహించదు.మరియు ఎలాంటి నష్టపరిహారం చెల్లించబడదు. పాటదారుడు విధిగా ఇన్సూరెన్స్ చేసి సదరు సర్టిఫికేటును అగ్రిమెంట్ చేసిన 60 రోజులలోగా గ్రామ పంచాయితికి దాఖలుచేయవలెను.
8. వేలంపాటదారులు వేలం రిజష్టరు లో పొందుపరచిన మరికొన్ని షరతులకు లోబడి ఉండవలెను.
9. ఎటువంటి పరిస్థితిలో నైనా వేలంపాటను పూర్తిగా రద్దు చేయు అదికారం గ్రామ పంచాయితికి కలదు.

గమనిక:
చేపల చెరువు వేలం లో పాల్గొనువారు అదనపు సమాచారం కొరకు గ్రామ పంచాయతీకార్యాలయం పనివేళలయందు సంప్రదించి తెలుసుకొనగలరు.

రావులపల్లి కోటేశ్వరరావు, సర్పంచ్
గ్రామ పంచాయతీ, నిప్పట్లపాడు
9866152385

ఇట్లు
పి.రవి కుమార్
పంచాయతీ కార్యదర్శి,
నిప్పట్లపాడు.
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ నెం : 9948710740

సిఎంకు వినూత్నంగా శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేసి అభిమానాన్ని చాటుకోవటం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరు వెంకటరెడ్డికి హాబీ. ఈ దఫా సిఎం పుట్టినరోజును పురస్కరించుకుని 175/175 సీట్లు లక్ష్యం నెరవేరాలని వరి కోతతో '175/175 జగనన్న' అని కనిపించేలాగా బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం, చుండూరు మండలంలోని వలివేరులోని వరి పొలంలో కోత కోయించాడు. జగన్ అధికారం చేపట్టిన మొదటి

జగన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ కోసిన వరి కోత

సంవత్సరం బాపట్ల బీచ్‌లో ఇసుకతో జగన్మోహన్ రెడ్డి విగ్రహాన్ని చేయించారు. తర్వాత సంవత్సరం జై జగనన్న అంటూ వారి కోత కోయించారు. తర్వాత సంవత్సరం రావిఆకు మీద జగన్మోహన్‌రెడ్డి ఫోటో గీయించారు. '175/175 జగనన్న' అని తన అభిమానాన్ని మరోసారి చాటుకున్న వెంకటరెడ్డిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున అభినందించారు.

వైసిపి ముఖ్యనాయకుల సమావేశం

ప్రజాశక్తి-పర్చూరు

సమావేశంలో మాట్లాడుతున్న రామనాథం బాబు

స్థానిక వైసిపి కార్యాలయంలో పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వైసిపి ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చుండూరి రవిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి రావి రామనాథంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గత రెండు రోజులుగా నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్పు గురించి పత్రికలలో వస్తున్నా ఉదంతాలు వాస్తవం కాదని కొట్టిపడేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని పర్చూరు వై జంక్షన్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేక ఆనందకుమారి, జడ్‌పిటిసి కొల్లా గంగాభవాని, వైసిపి వివిధ మండలాల కన్వీనర్లు కఠారి అప్పారావు, బండారు ప్రభాకర్‌రావు, పఠాన్ కాలేషావలి, మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, నాయకులు వై.హరిప్రసాద్, భవనం శ్రీనివాసరెడ్డి, కోట శ్రీనివాసరావు, గోరంట్ల శివకుమారి, ఒ.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మొక్కలు నాటుతున్న ఎంపిపి, జడ్‌పిటిసి

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గంగవరం రోడ్డులో ఎంపిపి బండారు అనూష, మాజీ జడ్‌పిటిసి భవనం శ్రీనివాసరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మాజీ ఎంపిపి కొల్లా వెంకటరావు, ఇంకొల్లు వైస్ ఎంపిపి తూమాటి చలమయ్య, ఎంపిటిసి ఆయేషాబుడే, పావులూరు ఎంపిటిసి చిట్టిబాబు, పావులూరు సొసైటీ ప్రెసిడెంట్ రామకష్ణ, ఎపిఒ రేణుక, వైసిపి నాయకులు యేజర్ల సైమన్ బాబు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఎలు, సిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **నగరం** : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ చింతల శ్రీకష్ణయ్య, జడ్‌పిటిసి మాన్యం నాగమణి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

12వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇదేమి కర్మ రాష్ట్రానికిలో టిడిపి నాయకులు

ప్రజల కష్టాలు తొలగాలంటే సైకిల్ రావాలని, ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు రావాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. 12వ డివిజన్‌లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి పట్టణ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి వైసిపి ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను పట్టణ నాయకులు అడిగి తెలుసుకున్నారు. 12వ డివిజన్‌లో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో జరిగిన అభివద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో డివిజన్‌లో ఒక్క ఒక్క సిసి రోడ్డు, డ్రైనేజీ కట్టకపోయినా ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రి గా చేసిన వ్యక్తి తాను చేశాను మరలా ఓటు వేయాలని అడుగు తున్నాడన్నారు. కొంచెం కూడా సిగ్గు లేకుండా ప్రజల వద్దకు వచ్చి ఏ విదంగా ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ఎవరు సుఖ శాంతులతో లేరని, సిఎం జగన్ పాలనతో ప్రజలందరూ విసిగిపోయారని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారం చేపడితేనే పేదలకు ప్రజలందరికీ ఎంతో మేలు చేకూరుతుందన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, వైవి.సుబ్బారావు, 12డివిజన్ కార్పొరేటర్ అంబూరి శ్రీను, 12వ డివిజన్ అధ్యక్షులు కాకా శ్రీను, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, వెంకటేశ్వరెడ్డి, చుండి శ్యామ్, కుసుమ కుమారి, నాళం నరసమ్మ, జూటూరి కృష్ణ, వేమూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి సునీత, నిడమానూరి పావని, దాయినేని ధర్మ,పెద్దిశెట్టి వరలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కపిల్ బాషా, టి.అనంతమ్మ,తమ్మిశెట్టి రమాదేవి, కొక్కిలిగడ్డ లక్ష్మి, పి.వెంకటేశ్వర్లు, బీరం అరుణారెడ్డి, నండూరి చంద్ర, సిద్దిఖ్ పాల్గొన్నారు.

బాలల హక్కుల కమిషన్ సభ్యులతో బివి.సాగర్

బాలల హక్కుల కమిషన్‌ను కలిసిన బివి సాగర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యులు గుండు సీతారాం, ఆదిలక్ష్మి రాజేంద్రనాథ్,పద్మావతిని హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి.సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బివి.సాగర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహ నిర్మూలనకు, బాల కార్బన్ నిర్మూలనకు బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలను నిర్మూలించుట సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత బాలలకు ప్రభుత్వ పథకాలు చేరువయ్యే విధంగా కషి చేస్తే వారి జీవితాలు బాగుంటా యన్నారు. బాలల హక్కులు, వారికున్న చట్టాలపై ప్రజలు కు విస్తత స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు బాలల ఉజ్వల భవిష్యత్తుకి తోడ్పడుతుందన్నారు. స్పందించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం కషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు కోసం కషి చేద్దామని వారు తెలియజేశారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట ఇదే

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

చెరుకుపల్లి : తల్లిదండ్రుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ఓ ప్రేమ జంట స్థానిక పోలీసులను మంగళవారం ఆశ్రయించారు. చెరుకు పల్లి మండలం పొన్నపల్లి గ్రామానికి చెందిన పిట్టు పవన్ కుమార్ రెడ్డి తెలంగాణా రాష్ట్రంలోని అదిలాబాద్ జిల్లాలో ఓ ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అక్కడ సుప్రియ అనే యువతితో పరిచయమైంది. అనంతరం ఇద్దరు ప్రేమించుకొని అమర్తలూరు మండలం గోవాడ శివాలయంలో వివాహం చేసుకున్నారు. అయితే తల్లిదండ్రులకు తెలియకుండా వివాహం చేసుకొన్నందున వారి నుంచి ఏమైనా ఇబ్బందులు వస్తాయోనని భావించారు. అందులో భాగంగా తమకు రక్షణ కల్పించాలని కోరుతూ చెరుకుపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఇరువురు మేజర్లు కావడంతో పోలీసులు వారి వద్ద సమాచారం సేకరించి వారి తల్లిదండ్రులకు తెలియజేశారు.

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

కొండపి : బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని పోలిరెడ్డిపాలెం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పెట్లూరు గ్రామానికి చెందిన ఆరితోటి శ్రీకాంత్ బైకుపై కొండపి వస్తున్నాడు. పోలిరెడ్డిపాలెం వద్ద వచ్చే సరికి పోలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొత్త సిద్దయ్య బైకుపై మేత మోపు తీసుకొని వచ్చాడు. ఈ క్రమంలో రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో సిద్దయ్య, శ్రీకాంత్ గాయాపడ్డారు. క్షతగాత్రులను 108లో వాహనంలో కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : రావి

సంతమాగులూరు : పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని పాల కేంద్రం వద్ద ఈనెల 21న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని మొక్కలు నాటారు. అనంతరం కృష్ణ చైతన్య గ్రామంలోని గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు గుండపునేని సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్, నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి, ముసలారెడ్డి, బండి కోటిరెడ్డి, మోదేపల్లి శ్రీనివాసరావు, ఎంపిడిఒ సాంబశివరావు పాల్గొన్నారు.

రామనాథంబాబుకు వినతి

పర్చూరు : గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించే కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలో భూసేకరణకు నోటిఫికేషన్ విషయమై వైసిపి పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జి రామనాథంబాబుకు నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రామమోహన్ రావు మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనగలు సర్పంచి యన్.విపిన్‌బాబు, అడుసుమల్లి ఉపసర్పంచి అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, నల్లమడ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

లగోను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

మార్చిలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు

బాపట్ల జిల్లా : గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు వచ్చే ఏడాది మార్చి 3,4 తేదీల్లో విశాఖ పట్టణంలో నిర్వహించనున్నారు.అందులో భాగంగా కార్యక్రమానికి సంబంధించిన లోగోను కలెక్టర్ విజయకృష్ణన్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు ద్వారా ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులను రాబట్టి రాష్టాన్ని పారిశ్రామికంగా అగ్రస్థానంలో నిలపడమే కాకుండా అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మదన్‌మోహన్ శెట్టి,ఎపిఐఐసిసి జోనల్ మేనేజర్ గోపికృష్ణ,అసిస్టెంట్ డైరక్టర్ సూరిబాబు,డిప్యూటీ జోనల్ మేనేజర్ దీవన్ పాల్గొన్నారు.

రూ.50వేల ఆర్థిక సాయం

అద్దంకి : అద్దంకి ఆర్‌టిసి డిపోలో కండక్టర్ పనిచేస్తూ అకాల మృతిచెందిన షేక్ చాంద్ బాషా కుటుంబ సభ్యులలో తోటి ఉద్యోగులు వంతు సాయంగా రూ. 50వేల నగదును మంగళవారం అందజేశారు. బాధిత కుంటుబానికి ఆదుకొనేందకు యూనియన్స్ కు అతీతముగా సహకరించిన ఉద్యోగులకు ఎస్‌డబ్ల్యుఎఫ్ అద్దంకి డిపో కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చాంద్ బాషాది విలీనపు హత్యే..

అద్దంకి డిపో కండక్టర్ షేక్ చాంద్ బాషాది విలీనపు హత్యేనని ఎస్‌డబ్ల్యుఎఫ్, సిఐటియు నాయకులు తిరుపతి రెడ్డి, గంగాధర్ తెలిపారు.చాంద్ బాషా మృతితో వారి కుటుంబం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. చాంద్ బాషా గత 3 నెలలుగా జీతం రాక, ఓటితో వస్తున్న డబ్బుతోనే జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. చేసిన పని డబ్బులు రాక, భవిష్యత్ ఓటి మొత్తం ఇవ్వరనే మనోవేదనతో మానసికంగా కంగి పోయి చాంద్ బాషా మృతిచెందినట్లు వార తెలిపారు.చివరకూ మట్టిఖర్చులకు కూడా నగదు ఇవ్వలేదని వాపోయారు. చాంద్ బాషా కుటుంబ సభ్యులకు రూ. 50 లక్షలు నష్టపరిహారం ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న వేగేశన నరేంద్ర వర్మ

రహస్య జీవో ఎందుకు?

బాపట్ల జిల్లా : వైసిపి జిల్లా కార్యాలయానికి రెండు ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం రహస్యంగా ఎందుకు జీవో జారీ చేసింది, ఆర్‌టిసి నుంచి ఎపిఐఐసి భూమి వెనక్కి తీసుకుంటే నిన్నటి వరకు ఆ విషయాన్ని ఆర్‌టిసి ఉన్నతాధికారులకు ఎందుకు తెలియజేయలేదో చెప్పాలని టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎపిఐఐసి నుంచి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి 2020 మార్చిలో అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులే చెపుతున్నాని తెలిపారు. అయితే పేదల కోసం తీసుకున్న భూమిని వైసిపి జిల్లా కార్యాలయానికి ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి బాపట్ల పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు , టిడిపి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు ,క్లస్టర్ ఇన్‌ఛార్జి మందపాటి ఆంద్రీయ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల జీవోను వ్యతిరేకిస్తున్నాం

- రాష్ట్రంలో 50వేల టీచర్ పోస్టుల ఖాళీలు
- చీరాల నియోజకవర్గంలో 650 బోగస్ ఓట్లు
- పీడీఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- చీరాల

ఉపాధ్యాయుల బదిలీల జీవోను వ్యతిరేకిస్తున్నట్లు పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మేగడ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులతో కలిసి మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ శాసన మండలిలో ఉపాధ్యాయ ,ప్రభుత్వ,ఉద్యోగులు,నిరుద్యోగులు,పెన్షనర్ల సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు గుంటూరు ప్రకాశం చిత్తూరు పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా తను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 50వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని క్యాబినెట్ మంత్రి వర్గం వెల్లడించినట్లు తెలిపారు.. 2014 నుంచి డిఎస్‌సిని ప్రకటించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని తెలిపారు. నిరుద్యోగులు డిఎస్‌పి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయ యూనియన్ నాయకులతో ఎలాంటి సంప్రదింపులు జరుపుకుండా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి సమయంలో ప్రత్యేక జీవోను తీసుకువచ్చి ఉపాధ్యాయులను బదిలీల ప్రక్రియను ప్రారంభినట్లు తెలిపారు. దీనికి తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో 500 పోస్టులు బ్లాక్ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం మంది ఉపాధ్యాయులు అవుట్ సోర్సింగ్, ప్రైవేట్, పార్ట్ టైం ఉద్యోగులుగా పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్పొరేట్ స్కూల్స్ కారనంగా చిన్న, మధ్య తరగతి స్కూళ్ల యాజమాన్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వారిని కూడా ఆదుకునేందుకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్‌ను అందించాలన్నారు. గహ సముదాయానికి వినియోగించే విద్యుత్‌గా పరిగణించి బిల్లులు కట్టించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.చీరాల నియోజకవర్గంలో సుమారు 650 బోగస్ ఓట్లను డిఇఒ సంతకంతో డిప్యూటీ డిఇఒ చేర్పించినట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడిని డిప్యూటీ డిఇఒను విధులు నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు కుర్రా రామారావు, గవిని నాగేశ్వరరావు, వీరాంజనేయులు, బిక్షాల బాబు తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో పర్యటనలో భాగంగా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలోని ఎవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ చెప్పారు. సభ సందర్భంగా విధులు నిర్వహిం చేందుకు వచ్చిన పోలీస్ అధి కారులకు మంగళవారం సూచనలు చేశారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులకు ఎస్‌పి సూచించారు. బందోబస్తు నిర్వహించే సమ యంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవ హరించాలన్నారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ నుంచి సభా వేదిక వరకూ సుమారు 1.6 కిలోమీటర్ల మేర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. బందో బస్తుకు 1,158 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి నట్లు తెలిపారు. 4 రోప్ పార్టీలు, 6 సెక్షన్‌ల స్ట్రైకింగ్ పార్టీలను వినియోగిస్తున్నామన్నారు ట్రాఫిక్ బందోబస్తులో ఉండే అధికారులు ట్రాఫిక్ నియంత్రణ మరియు మళ్లింపు సవ్యంగా జరిగేలా చూడాలన్నారు. వాహనాలను కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్‌పి

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల పరిధిలోని పొన్నపల్లి గ్రామంలో అక్రమంగా భూ రిజిస్ట్రేషన్ జరిగాయని వాటిని రద్దు చేసి బాధితులకు న్యాయం చేయాల కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్, కె.శరత్ ఆధ్వర్యంలో తహశీల్దారులో మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న ఉప విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్

మద్యం మత్తులో గురుకుల విద్యార్థులు

డిప్యూటీ డిఇఒ విచారణ

ప్రజాశక్తి-పర్చూరు

బాపట్ల జిల్లా, పర్చూరులోని సాంఘీక సంక్షేమ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు మత్తుమందుకు బానిసలవుతున్న విషయం మంగళవారం మళ్లీ వెలుగులోకి వచ్చింది.. గతంలో అక్కడ పనిచేస్తున్న వాచ్‌మెన్ చీరాల నుండి సిగరెట్లు, గంజాయి, మత్తుమందును తెచ్చి విద్యార్థులకు అలవాటు చేశాడు. పాఠశాలలో సగానికి పైగా విద్యార్థులు ఈ మత్తుమందుకు బానిసలయ్యారు. సీనియర్ విద్యార్థులు గంజాయి సేవించటాన్ని ఓ విద్యార్థి చూసి ప్రిన్సిపాల్‌కి చెప్పాడు. సదరు విద్యార్థినిని సీనియర్లు చితకబాదారు. దీనికి సంబంధించిన ఒక పాత వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వటంతో మంగళ వారం డిప్యూటీ డిఇఒ ఎ.కిరణ్‌కుమార్ సాంఘిక సంక్షేమ పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. అక్కడ ఉన్న విద్యార్థులను విచారించారు. ఇప్పటికీ పాఠశాలలో మద్యం సరఫరా అవుతుందని పదోతరగతి విద్యార్థి నాయక్ చెప్పడంతో అధికారులు విస్తుపోయారు. పాఠశాల పక్కనే తాగి పడేసిన ఖాళీ మందు సీసాలు కూడా పడి ఉండటంతో అవాక్కయ్యారు. విచారణకు వచ్చిన ఉప విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ప్రిన్సిపాల్‌ని వివరాలు అడిగి తెలుసు కున్నారు. సంవత్సరం నుండి పాఠశాలలోకి మత్తుమందు సరఫరా జరుగుతున్నా గత ప్రిన్సిపాల్ పట్టించు కోలేదు. తాను పై అధికారులకు తెలియ జేశానని ప్రస్తుత ప్రిన్సిపాల్ ఖాదర్‌వలీ తెలిపారు. ఇంత జరుగుతున్నా ఎలాంటి కట్టడి చర్యలు తీసుకోకపోవడంపై జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. విచారణ జరిపి ఉన్నతాది. కారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. విచారణలో ఎఒఇ డి.నాగేశ్వర రావు, ప్రధానోపాధ్యాయులు ఈదర రాజశేఖర్ పాల్గొన్నారు.

జెవివి సమతా సభ్యురాలు ఝాన్సీరాణి మృతి

నివాళులర్పించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి బాపట్ల రూరల్

జన విజ్ఞాన వేదిక సమతా సభ్యురాలు కమ్యూనిస్టు సిద్ధాంత సానుభూతి పరులు,కోట ఝాన్సీరాణి (55) మృతిచెందారు. మండలపరిధిలోని వెదుళ్లపల్లి గ్రామం లోని తన స్వగహంలో సోమవారం ఆమె మృతి చెందారు. ఆమె భర్త కోట వెంకటేశ్వర్లు రెడ్డి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడి కొనసాగుతున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఝాన్సీరాణి పార్థివదేహాన్ని సిపిఎం నాయకులు మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఝాన్సీరాణి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఝాన్సీరాణి శాస్త్రీయ, అభ్యుదయ సాంస్కతిక రంగాల్లో విశేష సేవలు అందించారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఘంటసాల కళాకారులు, గాయనీ, గాయకులు, కళా సంస్థలను ప్రోత్సహించారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకుడు నూతలపాటి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందర్, బి.తిరుమల రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, ఆర్‌టిసి యూనియన్ నాయకులు ఎం. కుమార్ , సిపిఎం నాయకులు బాబూరావు, వసంత రావు,కొండయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఆటో యూనియన్ నాయకులు వై. శ్రీనివాసరావు, ఎం. బుచ్చిరాజు, జన విజ్ఞాన వేదిక గుంటూరు ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్, కోశాధికారి జి.వెంకట రావు, జిల్లా ఉపాధ్యక్షుడు టి.జాన్‌బాబు వై. భాస్కరరావు బాపట్ల ,చీరాల ఒంగోలు, విజయవాడ, హైదరాబాద్, నరసరావుపేట మంగళగిరి, గుంటూరు ప్రాంతాలకు చెందిన ఝాన్సీ అభిమానులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మాట్లాడుతున్న రమేష్

ఐక్య పోరాటాల ద్వారా హక్కులు కాపాడుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు రమేష్

ప్రజాశక్తి-మర్రిపూడి

కార్మిక హక్కులను హరించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఐక్యపోరాటాల ద్వారా తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యం.రమేష్ అన్నారు. సిఐటియు మర్రిపూడి మండల 5వ మహాసభ ఐ.వి రావమ్మ అధ్యక్షతన జరిగింది. మహాసభలో ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్ స్వీపర్స్, వి.ఆర్.ఎ. వి.ఓ.ఎల సంఘం నాయకులు యం.పరిశుద్ధం, రమణమ్మ, అరుణజ్యోతి, హైమ, కె.చెన్నకేశవులు, డి.కొండయ్య, సునీత, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు అరికట్టాలని ర్యాలీ

ప్రజాశక్తి-పామూరు

బాల్యవివాహాలు అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ళ పద్మజ, స్వయంకషి సేవాసంస్థ అధ్యక్షులు ఎస్‌కె.నాయబ్‌రసూల్ అన్నారు. మంగళవారం సేవాసంస్థ అధ్యక్షులు ఎస్‌కె నాయబ్‌రసూల్, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కంబాలదిన్నె జిల్లాపరిషత్ హైస్కూల్‌లో, బొట్లగుడూరు హైస్కూలులో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీరెడ్డి, మహిళా పోలీసులు జి హరిత, శైలజ, ఏఎన్‌ఎం ప్రత్యూష, అంగన్వాడీ కార్యకర్తలు కె.అరుణ, రవనమ్మ పాల్గొన్నారు.

దెబ్బతిన్న గుండ్లకమ్మ బ్రిడ్జి పరిశీలన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

తర్లుపాడు టు కంభం రహదారిలో గల మార్కాపురం మండల పరిధిలోని బొడిచర్ల వద్ద దెబ్బతిని.. కుంగిపోయిన గుండ్లకమ్మ బ్రిడ్జిని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిన విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లి, నూతన బ్రిడ్జిని త్వరలో నిర్మించేందుకు కషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు ఎంపిపిలు పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, సూరెడ్డి భూలక్ష్మీ, మండల పరిషత్తు కో అప్షన్ సభ్యులు ఎస్ కె. మహమ్మద్ రఫీ, ఎంపీటీసీ మల్లాపురం లక్ష్మీదేవి, విద్యాకమిటి చైర్మన్ వనమా ఉమ మహేశ్వరి పాల్గొన్నారు.

గుండ్లకమ్మ బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

దేవస్థానం ఈవో సస్పెన్షన్

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం, పాత శింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో గతంలో ఈవోగా పనిచేసిన నందిగం రూపస్ కుమార్ సస్పెండ్ అయ్యారు. ఈ సంవత్సరం మే, జూన్ నెలల్లో ఆయన పాత శింగరాయకొండ దేవస్థానంలో పనిచేశారు. నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం నిధులను ఖర్చు చేశారు. అప్పుడు 'ప్రజాశక్తి'లో 'అప్పుల్లో లక్ష్మీనరసింహస్వామి' శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. దేవస్థానం అధికారులు విచారణ చేపట్టారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి ఆధ్వర్యంలో మూడుసార్లు మూడు నెలల పాటు విచారణ చేసి.. నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఈ దేవస్థానంతో పాటు ముంగమూరు దేవస్థానాల్లో కార్యదర్శిగా పనిచేశారు. అక్కడ కూడా భారీ అవినీతి జరిగిందని ఆరోపణలున్నాయి. సిఎస్‌పురం మండలం బైరవకోనలో కూడా ఈయన పనిచేశారు. అక్కడ కూడా నిధులు గోల్‌మాల్ అయ్యాయని అధికారులు తేల్చారు. ఈ నేపథ్యంలో మూడు చోట్ల దేవస్థానాల్లో అవినీతి జరిగిందని నిర్ధారణ కావడంతో ఆయనను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

పంట నష్టపోయిన రైతులను గుర్తించాలి

ప్రజాశక్తి-కొండపి

మాండూస్ తుపాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను వ్యవ సాయ సహాయకులు గుర్తించాలని మండల వ్యవసాయ అదికారి వి.రాము సూచించారు. మంగళవారం నాడు కొండపి వ్యవసాయ అధికారి కార్యాలయంలో విఏఏలతో కొండపి పొగాకు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది టి.సాయికుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు మార్కాపురంలోని కమలా హైస్కూల్ పిఇటి మాస్టర్ ఎస్.రజనీస్ ఎంపికయ్యారు. ఈ నెల 16వ తేదీ వరకు నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో 41వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో పాల్గొన్న కమలా హై స్కూల్ పిఇటి మాస్టర్ ఎస్.రజనీస్ 35 సంవత్సరాల విభా గంలో హైజంప్ విభాగంలో ప్రథమ స్థానంలో, ట్రిపుల్ జంప్ విభాగంలో ద్వితీయ స్థానం, 100 మీటర్ల పరుగు పందెములో తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. 400 మీటర్ల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. దీంతో 2023 ఫిబ్రవరి 14 నుండి 19వ తేదీ వరకు కోల్‌కతాలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం లభించింది.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులివ్వాలి

ఏపీవోకు సర్పంచ్ మమత వినతి

ప్రజాశక్తి-టంగుటూరు

పంచాయతీ పరిధిలోని శివారు కాలనీలలో మాండూస్ తుఫానుకు నిల్వచేరిన నీటిని తొలగించడంతో పాటు అంతర్గత రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓకి స్థానిక సర్పంచి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఏపీఓ ఎం సుభాషిణిని టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఉన్నతాధికారుల అనుమతి మేరకు మాత్రమే సర్పంచ్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా పనులు చేయగలమని ఏపీఓ సుభాషిణి పేర్కొన్నారు.

'మద్దిశెట్టి' రిసెప్షన్‌లో సిఎం జగన్

దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడు రాజీవ్-రోహిత వివాహ రిసప్షన్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. మంగళవారం ఉదయం దర్శిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ కార్యక్రమంలో సిఎం జగన్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో ఉదయం 11:20 గంటల సమయంలో దర్శి చేరుకున్న సిఎం జగన్‌కు జిల్లా నేతలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి వివాహ వేడుక ప్రాంగణానికి చేరుకున్నారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన మంత్రి ఆదిమూలపు సురేష్, టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యేలు, పలువురు నేతలు ఆయన వెంట ఉన్నారు. వివాహ వేడుకకు నియోజకవర్గం నుంచి నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. జన సమీకరణపై దృష్టి సారించారు. అన్ని గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలను ఆహ్వానించి వచ్చేలా చేశారు. రాజకీయ వేదికగానే మారింది. బలనిరూపణ కోసం ఆయన ప్రత్యేకంగా సమీకరణపై కేంద్రీకరించారనే చర్చ సాగుతోంది. వేదిక ముందు జనం ఉన్నప్పటికీ సిఎం జగన్ ఏమీ మాట్లాలేదు. సభికులకు అభివాదం చేశారు. కార్యకర్తలు జగన్ రాగానే ఉత్సాహంగా కేరింతలు వేశారు. సిఎం జగన్ వేదికపై కేవలం 15 నిమిషాలు గడిపారు. ఆయన రాకకు నాలుగు రోజులుగా జిల్లా అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

హెలీప్యాడ్ నుంచి రిసెప్షన్ వద్దకు బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి వస్తున్న సిఎం జగన్, జగన్‌కు స్వాగతం పలుకుతున్న మద్దిశెట్టి

సిఎం జగన్‌కు ఘనస్వాగతం..

సిఎం జగన్‌కు హెలిప్యాడ్ వద్ద జిల్లా నేతలు ఘనస్వాగతం పలికారు. వారిలో మంత్రి ఆదిమూలపు సురేష్, టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మల్లికగర్గ్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావు, పార్టీ కోఆర్డినేటర్ బీదా మస్తాన్, ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, అన్నా రాంబాబు, కె.నాగార్జునరెడ్డి, సుధాకర్‌బాబు, బుర్రా మధుసూధన్‌యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, అద్దంకి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య, కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ వెంకయ్య, మాజీ ఎమ్మెల్యేలు బాచిన చెంచుగరటయ్య, ఉడుముల శ్రీనివాసులరెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కదిరి బాబూరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, లిడ్‌క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్, వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కనకారావు మాదిగ, రవిప్రియ గ్రూప్ ఛైర్మన్ రవిశంకర్, వైసిపి యువ నాయకుడు శిద్దా సుధీర్, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, దర్శి ఎమ్మెల్యే సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్, రవీంద్ర, ఏఎంసీ ఛైర్మన్ వైవి.సుబ్బయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్, టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గంలోని ఎంపీపీలు సుధారాణి, సుంకరసునీత, బెల్లం కోటేశ్వరమ్మ, బొడిగొర్ల ఉషారాణి, తాడికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీలు మారం వెంకటరెడ్డి, రత్నరాజు, నాగిరెడ్డి, నాయకులు తుమ్మెద అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, యర్రబోతు వెంకటరెడ్డి, వీసీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాషా, పోశం మధుసూధనరెడ్డి, కోట రామిరెడ్డి, మోషే, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, బాపిరెడ్డి, కాకర్ల కష్ణారెడ్డి సూరిదేవర అంజయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో జబర్దస్త్ కమెడియన్ల బృందం చేసిన సందడి వీక్షకులను అలరించింది.

జగన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బలరాం, శిద్దా సుధీర్; మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లికగర్గ్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఎమ్మెల్సీ సునీత, దర్శి ఏఎంసి ఛైర్మన్ వైవి.సుబ్బయ్య, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, కదిరి బాబూరావు, బాచిన కృష్ణచైతన్య, వరికూటి అశోక్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, టిజెఆర్ సుధాకర్‌బాబు, బుర్రా మధుసూదన్, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాదాసి వెంకయ్య..

హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే అన్నా

ప్రజాశక్తి-గిద్దలూరు

గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా 7వ వార్డులో పర్యటించిన సమయంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలీ అన్నారు. పట్టణంలో 7వ వార్డు లోని పూసల బజార్, ఈశ్వరమ్మ గుడి లైన్ వద్ద విద్యుత్ లైన్ లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు వెంటనే వార్డులో విద్యుత్ స్థంబాలు వేసి విద్యుత్ లైను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అధికారులు సోమవారం విద్యుత్ స్థంబాలు వేసి విద్యుత్ లైన్ ఏర్పాటుచేశారు. విద్యుత్ లైన్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు, కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలీకి వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

తహశీల్దార్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పెద్ద చెరువు అలుగు పోరంబోకు స్థలం ఆక్రమించి అందులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని తహశీల్దార్ డి.భాగ్యలక్ష్మి మంగళవారం సాయంత్రం తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. సర్వే నం.164/1 లో గల రూముల ముందు అలుగు వాగును పూడ్చినట్లు గుర్తించారు. అదే విధంగా గతంలో ఆక్రమణలుగా ఉన్న భవనాన్ని అందులోని గదులను పరిశీలించారు. అలుగు పూడ్చిన ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. చెరువు అలుగు కాలువను పూడ్చి చదును చేసిన మట్టిని తొలగించాలని నగర పంచాయతీ కమిషనర్‌కు చెప్పారు. ఆమె వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆర్డీసీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెంచులకు, వృద్ధులకు, నిరుపేదలకు నిత్యావసర వస్తువులను ఆర్డీటీ కార్యాలయం నందు మంగళవారం తహశిల్దార్ వేణుగోపాల్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా తహశిల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ చెంచు గిరిజనులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ రీజన్ డైరెక్టర్ పుష్పలత, ఏరియా సిబ్బంది శ్రీనివాస్, గిరిజనులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని మంజునాథ కన్వెన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనల ప్రకారం బంధాలు బలపడాలన్నారు. అందరూ ఐకమత్యంగా కలిసి ఉండాలని సూచించారు. ఐకమత్యంగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. అనంతరం పాస్టర్లు దేవుని వాక్యోపదేశం చేశారు. పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పెద్దచెరువుగూడెంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రకాశం, కర్నూలు జిల్లాల సరిహద్దు ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల పెద్దచెరువు చెంచుగూడెంలో మంగళవారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. చెంచు గిరిజనులకు మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేశారు. ప్రొటీన్ పౌడర్లు అందజేశారు. ఆరోగ్య విద్యను బోధించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరోజ, కరుణాకర్, నారాయణరావు, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, సోమశేఖరమ్మ పాల్గొన్నారు.

నేడు గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల హెూరేబ్ చర్చ్ ప్రక్క గ్రౌండ్‌లో బుధవారం సాయంత్రం పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్సు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ జరుగుతాయని, పాస్టర్ల సంఘం మండల కన్వీనర్ తంగరాల యాకోబు, కార్యదర్శి దర్శనం యోహాను తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

కేంద్రాన్ని కోరిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కేం ద్రాన్ని కోరారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాలలో రూల్ నెంబర్ 377లో ఎంపి మాగుంట మాట్లాడుతూ మూడు వారాల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన తీవ్రమైన మాండూస్ తుఫాన్ తాకిడికి ప్రకాశం, నెల్లూ రు జిల్లాలో 50 వేల హెక్టార్లలో సాగుచేసిన పొగాకు పంటలో 25 వేల హెక్టార్లలోని పంట పూర్తిగా పొగాకు రైతులు పూర్తిగా నష్టపోయా రని తెలిపారు. ఇలాంటి తుఫాను గత 50 సంవత్సరాలలో ఈ ప్రాంతంలో సంభవించ లేదని, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో పొగాకు పంట నష్టాన్ని అంచనావేసి సహాయక చర్య లు చేపట్టడానికి ఒక కేంద్ర బందాన్ని పం పేందుకు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రిని ఆదేశిం చాలని కోరారు. పొగాకు రైతులు మరలా పంటను వేసుకోవటానికి వారికి బ్యాంకులు ఇచ్చిన రుణాలను పూర్తి వడ్డీ రాయితీతో రీషెడ్యూల్ చేయాలన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

బ్యాంకులు వడ్డీ లేని ఋణాలు వారికి మంజూరు చేయాలని, ఎకరానికి రూ.20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఒక్కో బ్యారన్‌కు రూ.50 వేలు వడ్డీ లేని రుణాలను పొగాకు బోర్డు మంజూరు చేయాలని, పొగాకు పంటను కూడా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో చేర్చాలని ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు.

అధిక ధరలకు అమ్మితే అనుమతులు రద్దు

వ్యవసాయాధికారి శ్రీనివాసులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఎరువులు, పురుగుమందుల దుకాణాదారులు ఎమ్మార్పీ ధరకు మించి అధిక ధరలకు మందులను విక్రయించినా, నిబంధనలు పాటిం చకపోయినా అనుమతులు రద్దు చేస్తామని మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మార్కాపురం పట్టణ, మండలంలోని పలు గ్రామాల్లో దుకాణాలను ఆయన తనిఖీ చేసి.. పలు దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విక్రయించే పురుగుమందుల పట్ల దుకాణ యజమానులు అప్రమత్తంగా లేనియెడల దుకాణ అనుమతులను రద్దు చేస్తామన్నారు. ప్రతి దుకాణంలో నిల్వ బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి మందుకు బిల్లులు ఇవ్వాలని వారికి సూచించారు. రైతులు మోసపోయినట్లు ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఏవో శ్రీనివాసులు హెచ్చరించారు. ప్రస్తుతం సాగులో ఉన్న శనగ పంటను ఆయన పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. శనగ పంటలో వచ్చే పొగాకు లద్దె పురుగుకు ఇమామెక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలని తెలిపారు. శనగ పంటలో ఎండుతెగులు గమనిస్తే హెక్సాకొనజోల్ మందును 400 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. అనంతరం తిప్పాయపాలెం గ్రామంలోని సాయిలతా దుకాణ:లో సరైన అనుమతి పత్రాలు (ఫారం-0) లేని కారణంగా రూ.55,800 సంబంధించి మందుల అమ్మకాలను నిలిపివేశారు. కార్యక్రమంలో తిప్పాయిపాలెం ఉద్యానవన సహాయకులు శివశంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న ఏవో శ్రీనివాసులు

కార్మిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రఫీ ధ్వజం

ప్రజాశక్తి-మార్కాపురం

వివిధ రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం రఫీ ధ్వజమెత్తారు. సిఐటియు మార్కాపురం టౌన్, మండల 11వ మహాసభలు స్థానిక ఎన్జీవో హెూం నందు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రఫీ మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా కార్మికుల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. ఒక్క కార్మికుల విషయంలోనే కాదని, ప్రజలకు కూడా వ్యతిరేకమైన విధానాలను పాలకులు అవలంభిస్తున్నారన్నారు. కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా పాలన సాగుతోందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చట్టాలను మార్చడం సరికాదన్నారు. జాతి సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టాలనుకోవడం మంచిది కాదన్నారు. కార్మికుల వేతనాలు పెంచాలని కోరగా... అదేమీ పట్టించుకోకుండా కార్పొరేట్లకు రూ.వందలాది కోట్లు సబ్సిడీ, రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. మహాసభలకు ఎన్జీవోస్ ఏరియా కార్యదర్శి శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య, పట్టణ పౌర సంఘాల సమైక్య నాయకులు డి సోమయ్య సంఘీభావం తెలిపారు. సిఐటియు జరిపే ప్రతి పోరాటానికీ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. మహాసభకు ముందుగా సిఐటియు జెండాను సీనియర్ నాయకులు జి చెన్నకేశవులు ఆవిష్కరించగా... కే సుబ్బరాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం.లక్ష్మి, ఎం. హెప్సిబా అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, టి గురునాథం, టి రాములు, ఎం బాల శేషయ్య, షేక్ భాష, వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, ఏసేబు, రామిరెడి, నాగరాజు, రంగమ్మ, కొండయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డికెఎం రఫి

రైతుభరోసా కేంద్రానికి తాళం వేస్తున్న చెన్నారెడ్డి

అద్దె చెల్లించనందుకు

రైతు భరోసా కేంద్రానికి తాళం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని సచివాలయం-3 పరిధిలో గల రైతు భరోసా కేంద్రానికి అద్దె చెల్లించకపోవడంతో ఆ భవనం యజమాని అమ్మిరెడ్డి చెన్నారెడ్డి మంగళవారం రైతు భరోసా కేంద్రానికి తాళం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి అద్దె చెల్లించలేదన్నారు. అద్దె ఇవ్వాలని అడిగితే బిల్లులు పడలేదని చెబుతున్నారని పేర్కొన్నారు. అందుకే గత్యంతరం లేక తాళం వేసినట్లు చెప్పారు. ఇటీవల యర్రగొండపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్న సమయంలో కూడా తాను తాళం వేశానని చెప్పారు. అయితే అప్పట్లో సంబంధిత అధికారులు అద్దె చెల్లిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గడువు దాటినా చెల్లించకపోవడంతో తిరిగి తాళం వేసినట్లు తెలిపారు. అద్దె చెల్లించనిదే తాళం తీసే ప్రసక్తే లేదన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గేట్ మీటింగ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఎపి పిటిడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక డిపో ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ కార్యదర్శి జనార్ధనరావు మాట్లాడుతూ డిసెంబర్ నెల నుండి ఓటి మరియు ఇతర అలవెన్స్‌లు చెల్లించాలని గతంలో చెల్లించవలసిన 3నెలల అరియర్స్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షులు బి. బి. వెంకటేశ్వర్లు, రీజనల్ ప్రచార కార్యదర్శి శేఖర్ నాయుడు పాల్గొన్నారు.

విజ్ఞానాభివృద్ధికి వైజ్ఞానిక ప్రదర్శలు అవసరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విజ్ఞానాభివృద్ధికి వైజ్ఞానిక ప్రదర్శలు ఎంతో అవసరమని తహశీల్దార్ కె.రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో పిఎస్, యూపిఎస్, హెచ్‌ఎస్ స్థాయి విద్యార్థులకు మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి.. మాట్లాడారు. ప్రతి విద్యార్థికీ వైజ్ఞానిక శాస్త్రీయ దృక్పథం ఎంతో అవపరమన్నారు. పాఠశాల స్థాయి నుంచి వాటిని పెంపొందించేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని తెలిపారు. ఎంఈవో పి.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి 50 ప్రాజెక్టులు, యూపి, హైస్కూల్ స్థాయి నుంచి 75 ప్రాజెక్టులు, ఐదు విభాగాలలో ప్రదర్శించారని తెలిపారు. ఉపాధ్యాయులు చక్కగా అవగాహన కల్పించారని తెలిపారు. విద్యార్థుల ప్రదర్శన ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జి పుష్పరాజు, డాక్టర్ కె శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగమూర్తి, ఎన్.కోటిప్రసన్న, రామదాసు నాయక్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. షార్ప్స్ సంస్థ ప్రతినిధులు మరియబాబు, భాగ్యలక్ష్మి, ధర్మానాయక్‌లు విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్లు బహుకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ అరుణాబాయి, పుల్లలచెరువు ఎంఈవో సామ్యూల్‌జాన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య, డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి, సిఆర్‌పిలు కోటి, మూర్తి, దుర్గారావు, గురువార్జున్ పాల్గొన్నారు.

వికలాంగులకు పింఛన్ రూ.ఆరు వేలివ్వాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వికలాంగుల సమస్యలను పరిష్కరించి, నెలకు రూ.ఆరు వేలు పింఛన్ ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి యర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వినుకొండ రోడ్డులోని శ్రీనివాస థియేటర్ ఆవరణలో నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో త్రిపురాంతకం మండల అధ్యక్షులు పి.చంద్రశేఖర్ రెడ్డి, దోర్నాల మండల అధ్యక్షులు పి. గోపి నాథ్, కార్యదర్శి వెచ్చా పవన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - రేపల్లె

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని అంకమ్మ చెట్టు సెంటర్ వైసిపి రేపల్లె పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైసిపి పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈనెల 28న మహిళలకు క్రీడా పోటీలు, 8వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేయనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్లు ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్త, గడ్డం రాధాకష్ణమూర్తి, ది కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ చదలవాడ శ్రీనివాసరావు,వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, మున్సిపల్ కమిషనర్ విజయసారథి, వైసిపి, నాయకులు అధికారులు పాల్గొన్నారు. **కర్లపాలెం :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మండల పరిధిలోని చింతయపాలెం

కర్లపాలెంలో విజేతలతో వైసిపి నాయకులు, ఉపాధ్యాయులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. వైసిపి యాజలి ఇన్‌ఛార్జి పేరాల వెంకట సురేష్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో బాల బాలికలకు కబడ్డీ పోటీలు మంగళవారం నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ కన్వీనర్ సీతారామరెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘటన జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం విజేతలకు విజేతలకు నగదు, షీల్డ్ అందజేశారు. బాలురు విభాగంలో మొదటి బహుమతిగా రూ. 5,116 హై వెండ్ హైస్కూల్, ద్వితీయ బహుమతిగా రూ.3,116 పేరలి జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు సాధించారు. బాలికల విభాగంలో మొదటి బహుమతిగా రూ. 5,116 పెరలి జడ్‌పి హైస్కూల్, ద్వితీయ బహుమతిగా రూ.3,116 గణపవరం జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, జడ్‌పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, ఎంపిటిసిలు తాండ్ర సాంబశివరావు. రాథం శెట్టి లక్ష్మణ్, యూత్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, కో ఆప్షన్ మాజీ సభ్యులు తాజ్, నాయకులు పరమానంద కుమార్, నాగేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, బెనర్జీ, జయభరత్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చీరాల :** విద్యార్థులు చదువుతో క్రీడలలోనూ రాణించాలని పేరాల హైస్కూల్ హెచ్‌ఎం బేతాళ సాల్మన్ తెలిపారు. బుధవారం సిఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ పోటీలు మంగళవారం నిర్వహించారు. తొలుత ముందస్తుగా సిఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన కేక్‌ను కోసి విద్యార్థులకు పంచారు. ఈ కార్యక్రమంలో వై. గాంధీ , రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర ,వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. రమణారావు ,యన్నం యల్లమందేశ్వరరావు ,వెలుగొండా రెడ్డి చంద్రశేఖర్ ,శివ వర ప్రసాద్ మాధవి,సుశీల ,విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునరుద్ధరణకు రూ.2.40 లక్షల విరాళం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి మండలం వేలమూరిపాడు గ్రామంలో కొలువైయున్న శ్రీసీతారామస్వామి వారి దేవాలయ పునరుద్ధరణ పనులకు ఆ గ్రామ పూర్వ వాస్తవ్యుడు కీర్తిశేషుడు చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి మనమళ్లు రూ.2.40 లక్షల విరాళాన్ని మంగళవారం అందజేశారు. మా ఊరు అభివద్ధి కమిటీ గ్రామ కో ఆర్డినేటర్లు ఉప్పుటూరి నరసింహారావు,కొల్లా ప్రసాదరావు, నర్రా ఖాజారావుకు చిన్ని నాగేశ్వరరావు, చిన్ని సుధాకర రావు,చిన్ని కామేశ్వరరావు,చిన్ని శ్రీనివాస రావు,చిన్ని పెద అంజిబాబు,చిన్ని చిన అంజిబాబు,చిన్ని శ్రీమన్నారాయణ, చిన్ని మురళీ కృష్ణ ఈ విరాళాన్ని అందజేశారు. అదేవిధంగా చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా ట్రస్టును ఏర్పాటు చేసిన అద్దంకిలోని బంగ్లా రోడ్డులో ఓ ఫంక్షన్ హాల్‌ను నిర్మించి కుల మతాలకు అతీతంగా అందరికీ ఉచితంగా



విరాళం అందజేస్తున్న దాతలు

ఇస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి చదువు కోసం అద్దంకి వస్తున్న విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తున్నారు. శింగరకొండ దేవస్థానం వద్ద రూ. 20 లక్షలతో వసతిగహాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా మా ఊరు అభివద్ధి కమిటీ కన్వీనర్ ఉప్పుటూరి నరసింహారావు మాట్లాడుతూ తమ గ్రామం మీద మమకారంతో వారి తాతయ్య అమ్మమ్మ మీద గౌరవంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్ని కుటుంబం అభినందనీయులనని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ చిన్ని శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని కలిగి ఉండాలన్నారు. రోటరీ క్లబ్ సెక్రెటరీ చిన్ని మురళీకష్ణ మాట్లాడుతూ ఎలాంటి ఆధునిక యంత్రాలు లేని సమయంలో తమ తాతయ్య నాలుగు వందల ఎకరాలకు పైగా వ్యవసాయం చేసి వేల మంది కూలీలకు ఉపాధిని కల్పించినట్లు తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తాము కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎఐఐ ఆవిర్భావ దినోత్సవం

కనిగిరి : ఎల్‌ఐసిలో బీమా సుగం పాలసీని వెనక్కి తీసుకోవాలని ఎల్‌ఐసి ఎఐఐ కనిగిరి శాట్‌లైట్ ఆఫీస్ సీనియర్ నాయకులు వి.కోటేశ్వరరెడ్డి అన్నారు. ఎల్‌ఐసి ఎఐఐ 19వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కనిగిరి ఎల్‌ఐసి కార్యాలయంలో ఎల్‌ఐసి ఎఐఐ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఐఆర్‌డిఎ డ్రాఫ్ట్‌ను కేంద్రం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. 2003లో ట్రేడ్ యూనియన్ యాక్టు ప్రకారం ఎఐఐను స్థాపించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఎల్‌ఐసి పరిరక్షణ, ఏజెంట్ల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఐ నాయకులు వి.కోటేశ్వరరావు, నారాయణ, ఏజెంట్లు జివి.ప్రసాద్, పి.చెన్నారావు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-జరుగుమల్లి

జరుగుమల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బెల్లం నిర్మలా సత్యన్నారాయణ అధ్యక్షతన బుధవారం మద్యాహ్నాం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ యపి.రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల సాల్వేషన్ ఆర్మీ స్కూల్ గ్రౌండ్‌లో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలలో ఫౌండేషన్ చైర్మన్, టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ,అంతర్జాతీయ సువార్త ప్రసంగికులు పాల్ ఇమాన్యుల్ పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నరేంద్ర వర్మ మాట్లాడుతూ మానవ చరిత్రలో మరపురాని, మహోన్నతమైన, మధురానుభూతిని కలిగించే మహత్తరమైన పండుగ క్రిస్మస్ అని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, దయ, కరుణలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నరేంద్ర వర్మ

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-పర్చూరు

తుఫాను కారనంగా దెబ్బతిన్న పంటలను ఎఒ రామమోహన్‌రెడ్డితో కలిసి రైతు సంఘం నాయకులు మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని చిననందిపాడు, అడుసుమల్లి గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంటలను కాపాడుకొనేందుకు రైతులు తీసుకోవాల్సిన చర్యలను గురించి వారికి వివరించారు. అనంతరం రైతు సంఘం నాయకులు పర్చూరు వ్యవసాయ కార్యాలయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి శంకరయ్య, వణుకూరి శ్రీనివాసరెడ్డి, చిననందిపాడు మాజీ సర్పంచి కొత్త శేషయ్య, హుస్సేన్, శివనాగేశ్వరరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎఒతో చర్చిస్తున్న రైతుసంఘం నాయకులు

మొక్కలు నాటుతున్న ఎంపిపి

మొక్కలు నాటిన ఎంపిపి

ప్రజాశక్తి-జరుగుమల్లి

ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి బెల్లం నిర్మలా సత్యాన్నారాయణ మంగళవారం మెక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.రామకృష్ణ, ఇఒపిఆర్‌డి సిహెచ్. శ్రీనివాసరావు, సర్పంచి పున్నారావు పాల్గొన్నారు. అదేవిధంగా చింతలపాలెం గ్రామంలో వైసిపి నాయకురాలు పల్లా అనూరాధ మెక్కలు నాటారు.

నేడు సెమీ క్రిస్మస్ వేడుకలు

కనిగిరి : టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, ఎస్‌సి సెల్ నాయకుడు బుల్లా బాలబాబు తెలిపారు. అమరావతి గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రజలందరకూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఎల్ఐసి ఏంజెట్లకు సన్మానం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి శాటిలైట్ ఎల్ఐసి బ్రాంచిని జాతీయ స్థాయిలో నిలిపిన ఘనత ఏజెంట్‌లదేనని బ్రాంచి మేనేజర్ సుబ్బయ్య తెలియజేశారు. డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ యూనిట్ సమావేశం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ ఎల్ఐసి కార్పోరేషన్ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సద్వినియోగం చేసుకొనేలా ఏజెంట్‌లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం ఎండిఆర్‌టి సాధించిన ఏజెంట్లు చంద్రహాస్ొడ్డి, వెంకటరెడ్డి, ఎక్కువ పాలసీలు సేకరించిన ఏజెంట్లు తిరుపతయ్య, త్రోవగుంట షఫి, రమణయ్యలను సన్మానించారు. అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఒ వెంకటేశ్వరరావు, డిఒలు శ్రీవర్ధన్‌రెడ్డి, కొండలరావు, ఏజెంట్లు పాల్గొనారు.

నిర్వాసితులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-పెద్దారవీడు

శ్రీపూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరుతూ వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. దర్శికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కృష్ణారెడ్డి కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో నీటి సరఫరా చేసిన టాంకర్లకు బిల్లులు మంజూరు చేయాలని, సచివాలయ, రైతు భరోసా కేంద్రాలు, డ్రైనేజీ, సిసి రోడ్లు బిల్లులు మంజూరు చేయాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

చెరుకుపల్లి : మండల పరిధజలోని గుల్లపల్లి తూర్పుహరిజనవాడ హోలీ ఫైర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకట కొండారెడ్డి, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, హోలి ఫైర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు నూతలపాటి అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రభుత్వ ఆస్తులే..

రాజ్యసభ సభ్యులు మోపిదేవి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రభుత్వ ఆస్తులేనని వైసిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైందని ఆయన చెప్పుకొచ్చారు. బాపట్లలో ఆర్టీసీ స్థలాన్ని వైసీపీ కార్యాలయానికి నామమాత్రపు రుసుముకే లీజుకు ఇవ్వడంపై దుమారం రేగడంతో మోపిదేవి వివరణ ఇచ్చారు. మంగళవారం బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి సేకరించిన స్థలం విషయంలో అంతా చట్ట ప్రకారమే జరిగిందని, అన్ని అనుమతులు ఉన్నాయని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రభుత్వ స్థలాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకోవచ్చని జీవో జారీ చేశారన్నారు. అయితే పారిశ్రామిక అభివద్ధి సంస్థకు చెందిన స్థలాన్ని గతంలోనే ఆర్టీసీ నుంచి ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు.

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి

ఆర్టీసీ ఇప్పుడు కార్పొరేషన్ కాదని, ప్రభుత్వంలో విలీనం అయ్యిందన్నారు. అందువల్ల ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రభుత్వ ఆస్తులేనన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వం నుంచి సదరు స్థలంను లీజ్‌కు తీసుకొని వైసిపి కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దీనిపై ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతే శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించిన జీవో పత్రాలను మోపిదేవి విలేకరులకు చూపించారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెలవులు అమలుచేయాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుల ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని జిల్లాలలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సెలవులు తప్పని సరిగా అమలు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, డాక్టర్ జంగం రాజేంద్ర ప్రసాద్, బి.పద్మావతి, ఆదిలక్ష్మి ఆదేశించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో " రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో బాలల హక్కులు చట్టాలపై అవగాహన సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న కమిషన్ సభ్యులు సీతారాం, రాజేంద్ర ప్రసాద్, పద్మావతి, ఆది లక్ష్మి మాట్లాడుతూ ప్రధానంగా ప్రైవేట్, ర్పొరేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు హక్కులకు సంబంధించి ఉల్లంఘనలుఎదుర్కొంటున్నట్లు తమ దష్టికి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు, ఇటువంటి పాఠశాలల వివరాలు గోప్యంగా సేకరించి ప్రభుత్వం దష్టికి తీసుకు వెళుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా ప్రతి నెల రెండో శనివారం, ప్రతి ఆదివారం సెలవులు, వివిధ పండగలు సెలవులు అమలు పర్చాల్సిందేనని పేర్కొన్నారు. ఈ సెలవులు అన్ని పాఠశాలల యాజమాన్యాలకు వర్తిస్తాయని, ఏ పాఠశాలకు, యాజమాన్యానికి మినహాయింపులు ఉండబోవన్నారు, ప్రకాశం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాల విద్యార్థికి శారీరక దారుఢ్యంలో భాగంగా క్రీడా మైదానాల్లో ఆటలు ఆడిపించేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖాధికారులుకు ఆదేశించారు. పిల్లల్లో మానసిక పరిపక్వతకు సైకాలజిస్టులను నియమించాలని సూచించారు. రాష్ట్రంలో పిల్లల హక్కులకు ఎక్కడైనా విఘాతం కలిగితే కమిషన్ యుద్ధప్రాతిపదికన స్పందించి చర్యలకు సిఫారసులు చేయనున్నామన్నారు, ఫిర్యాదులు 1098 చైల్డ్ లైన్ అందించేలా నోటీసు బోర్డులలో అందరికి తెలిసేలా బహిరంగ పరచాలని సూచించారు. జిల్లా విద్యా శాఖాధికారి బి.విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించిన అంశాలన్ని అమలు జరిగేలా యాజమాన్యాలును సంఘటిత పరిచే ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. వీటి అమలు తనిఖీ బందాలను నియమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్, పిఒఎస్ ఐసి ప్రమోద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ విజయభాస్కర్

గోల్డ్, ఫర్నీచర్ క్లస్టర్ ఏర్పాటుకు కృషి

రాష్ట్ర ఖాదీ గ్రామ ఉద్యోగ మహాసభ విద్యాలయ ప్రిన్సిపల్ రవికుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విశ్వబ్రాహ్మణ చేతి వృత్తుల వారికి రూ.5 కోట్లతో గోల్డ్, ఫర్నీచర్ క్లస్టర్ ఏర్పాటుకు కషి చేస్తామని రాష్ట్ర ఖాదీ గ్రామ ఉద్యోగ మహాసభ విద్యాలయ ప్రిన్సిపల్ రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో మంగళవారం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసా చారి అధ్యక్షతన ప్రభుత్వ రాయితీ పథకాలపై అవగాహన సదస్సు మంగళశారం జరిగింది. అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఖాది గ్రామ ఉద్యోగ మహా విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్. రవికుమార్, జిల్లా పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ ఎం.మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఖాది పరిశ్రమ మండలి డిప్యూటీ డైరెక్టర్ ఎం సత్యసాయిమణి పాల్గొన్నారు. ఖాదీ గ్రామ ఉద్యోగ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్.రవికుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మధుసూదన్‌రెడ్డి, ఖాదీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎం.సత్యసాయి మణి మాట్లాడారు. సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు, కంచర్ల నాగనరసింహచారి, వేల్పూర్ రామారావు, రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, జిల్లా సహాయ కార్యదర్శి ఫణిదపు సుధాకర్, సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి, గౌరవాధ్యక్షులు పత్తిపాటి బాల బ్రహ్మాచారి, రిటైర్డ్ ఉద్యోగ సంఘ అధ్యక్షులు సానల విశ్వరూపాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్తులూరు మల్లికార్జునచారి, మల్లవరపు నటరాజ్, నిమ్మకూరి మాల్యాద్రి, ఒంగోలు ప్రధాన కార్యదర్శి ఏల్చూరి హేమంత్‌కుమార్, గోనుగుంట బ్రహ్మేంద్రకుమార్, నూతలపాటి పోతులూరి ఆచారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్

ప్రపంచీకరణ విధానాలతో పెరుగుతున్న హింస

- మహిళలపై హింస అరికట్టడంలో పాలకుల వైఫల్యం
- యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి విమర్శ

మాట్లాడుతున్న ఉమామహేశ్వరి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచీకరణ విధానాలతో మహిళలు, చిన్నారులపై హింస, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లాస్థాయి కార్యకర్తల శిక్షణా తరగతులు మంగళవారం జరిగాయి. తరగతులకు జిల్లా ఐద్వా అధ్యక్షురాలు ఎస్‌డి షమ్మి అధ్యక్షత వహించారు. "ప్రపంచీకరణ సంస్కరణలు మహిళల మీద ప్రభావం" అనే అంశంపై జి ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రపంచీకరణ విధానాలతో ఉపాధి కోల్పోవడమే కాక, మహిళలు వున్న కొద్దిపాటి సమానత్వాన్ని కూడా కోల్పోతున్నారన్నారు. హింస అఘాయిత్యాలు తీవ్ర రూపం దాలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం దిగుమతితో సమాజం అభివద్ధిలో ముందుకు పోతుందన్నారు. ప్రపంచంతో పోటీ పడుతుందని పాలకులు చెబుతున్నారని, అసమానతలు సృష్టించడంలో అత్యున్నత స్థానానికి దేశం చేరిందన్నారు. దేశ ప్రజలు తమ తమ శక్తియుక్తులతో సష్టించబడిన సంపద కొద్ది మంది చేతుల్లోకి చేరుతుందన్నారు. వ్యవసాయ రంగంలో నేడు మహిళలు ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారని, అసంఘటిత రంగంలోనీ వివిధ రకాల పనుల్లో మహిళలు గణనీయమైన సంఖ్యలో పెరుగుతున్నారన్నారు. ఉపాధి లేమీ, కనీస వేతనాలు దక్కకపోవడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు మహిళలకు ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు. ప్రపంచీకరణ విధానాలతో ఇవి అంతమొందిస్తామని చెబుతున్న పాలకుల మాటలు 30 ఏళ్ల సంస్కరణల అనంతరం పరిష్కరించబడకపోగా మరింత విజంభిస్తున్నాయన్నారు. శిక్షణా తరగతుల్లో సిఐటియు జిల్లా నాయకులు జివి కొండారెడ్డి 'మహిళలు - మహిళా ఉద్యమాలు' అనే అంశంపై మాట్లాడారు. ఐద్వా జిల్లా మాజీ కార్యదర్శి ఎస్‌కె మున్వర్‌సుల్తానా మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా నాయకులు జి. ఆదిలక్ష్మి, కె రాజేశ్వరి, కె.లక్ష్మీ ప్రసన్న, ఏ.సీతామహాలక్ష్మి, బి.రాజ్యలక్ష్మి, బషీర, భానుమతి, ఖాదరున్నీసాబి పాల్గొన్నారు.

కస్తూరిబాలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తర్లుపాడు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని కలుజువ్వలపాడు కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఎంపిడిఓ ఎస్.నరసింహులు, కలుజ్వలపాడు సర్పంచి శిఖామణి, వైసిపి నాయకులు కొండారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, రాగసముద్రం సర్పంచి రమణారెడ్డి, ఏపిఎం డి.పిచ్చయ్యలు మొక్కలు నాటి సిఎం జగన్మోహన్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సరోజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అధికారులు మంగళవారం శింగరాయకొండ ప్రభుత్వ కార్యాలయం దగ్గర మొక్కలు నాటారు. కార్యక్రమంలో శింగరాయకొండ ఎంపీడీవో జమీఉల్లా, ఏపీవో సుధాకర్, పంచాయతీ సెక్రటరీ సైదులు, నాయకులు సలీంబాషా, సవలం కోటేశ్వరరావు, చొప్పర వెంకన్న, కరీం భాషా, రాజు వెంకటేశ్వర్ రెడ్డి, సోమిశెట్టి సురేష్, షేక్ మస్తాన్, షేక్ కాజా కష్ణారెడ్డి, సిరిమల రమేష్, నాగేశ్వరరావు, కుంచాల సురేష్, కొండలరావు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి